క్లుప్తంగా

ముగిసిన బాస్కెట్‌బాల్ శిక్షణ



భీమవరంలో బాస్కెట్‌బాల్ శిక్షణ ముగించుకున్న క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్‌టీయూకె యూనివర్సిటీ మహిళా బాస్కెట్‌బాల్ బృందం పొందుతున్న శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం జగపతిరాజు మాట్లాడుతూ తమ కళాశాలలో శిక్షణ పొందిన విద్యార్థులు సౌత్ జోన్ పోటీల్లో విజయం సాధించి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం క్రీడాకారులకు సూట్స్‌ను పంపిణీ చేశారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.సత్యనారాయణరాజు, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్స్ హరి మోహన్, జి.సారిక, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా ఫ్యామిలీ డాక్టర్ సేవలు



డాక్టర్లను అభినందిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): ఫ్యామిలీ డాక్టర్ సేవలను గ్రామాలలో విస్తృతంగా అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కోరారు. భీమవరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు గ్రామస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అత్యుత్తమంగా నిర్వహించిన డాక్టర్లను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం అభినందించారు. డిసెంబర్ నెలలో పశ్చిమగోదావరి జిల్లాకు రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన ఐదు మంది డాక్టర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. పెదకాపవరం, ఐరగవరం, ఆలమూరు, ఉండి, పెనుమంట్రలలో పనిచేస్తున్న డాక్టరు ఎస్.కె సద్దాం హుస్సేన్, మౌనిక, ప్రదీప్ కుమార్, ధర్మ తేజ, వై.అనూష ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ డి.మహేశ్వరరావు, అడిషనల్ డీఎంఅండ్ హెచ్‌ఓ భాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ టీచర్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

వైఎస్సార్ టీచర్స్ ఫెడరషన్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా వైఎస్ఆర్ టీచర్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి .జే.ప్రభువరం, ప్రధాన కార్యదర్శి మురాల సుధాకర్, గౌరవ అధ్యక్షులు బొద్దేటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఉండిలో విజిబుల్ పోలీసింగ్

ఉండి: గ్రామంలో పోలీసులు మంగళవారం నుంచి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై కె.గంగాధరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేరాల నియంత్రణ,వాహన తనఖీలు, ట్రాఫిక్ నియంత్రణ, అనుమానితుల గుర్తింపు, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి తదితర అంశాలు పరిశీలిస్తూ ప్రతి రోజు ఉండి సెంటర్‌లో సాయంత్రం 5 గంటల నుండి 7:30 గంటల వరకు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

ఉండి: రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతారని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు (హరిబాబు) అన్నారు.మంగళవారం ఉండిలో ఆకివీడు, ఉండి మండలాలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల డైరీని ఎంపీపీ ఆవిష్కరించారు. రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా ఉపాధ్యక్షుడు అల్లూరి గాంధీబాబు రాజు,మండల ఉపాధ్యక్షుడు గాదిరాజు రంగరాజు, ముదునూరి గోపాలరాజు, విజ్జు ఆదినారాయణ, పెన్మత్స రంగప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమం కోసమే పథకాలు

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు



కాళ్ల హాస్టల్లో పింఛన్లు పంపిణీ చేస్తున్న పీవీఎల్ నరసింహరాజు



తుందుర్రు పింఛన్ నగదును అందిస్తున్న దృశ్యం



రాయకుదురులో పింఛన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

కాళ్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏ పథకం ప్రవేశ పెట్టినా పేద ప్రజల సంక్షేమం కోసమే పెడుతున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన పింఛన్లు అందిస్తున్న వైఎస్సార్ పింఛన్లు కానుక కార్యక్రమాన్ని కాళ్ల-1,2, సీసలి, కోమటి గుంట, కోలనపల్లి, కాళ్లకూరు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ప్రధానంగా మండల కేంద్రమైన కాళ్ల ఇంటిగ్రేడ్ హాస్టల్లో నిర్వహించిన వైఎస్సార్ పింఛన్ల కానుక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీవీఎల్ హాజరై పెంచిన ఇస్తున్న పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. ఆయన ఏ కార్యక్రమం చేసినా ఏ పథకం ప్రవేశపెట్టినా పేద ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. ఒకపక్క రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుంటే అవి చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ ను పెంచుకుంటూ పోతున్నారన్నారు. ప్రస్తుతం రూ.2750కు పెంచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, కాళ్ల సొసైటీ అధ్యక్షుడు సుంకర భోగేశ్వరరావు, సర్పంచ్ బందా విజయ, ఎంపీటీసీ సభ్యురాలు సత్యవతి, గనిశెట్టి పుండరీకాంక్షుడు, మాదాసు ఆబ్బులు, గంటా బాలు, గనిశెట్టి బెనర్జీ, వడ్డీ కాసులు,షణ్ముఖ, నిమ్మల వెంకటరత్నం, గోళ్ళ నాగేశ్వరరావు, మహంకాళి, శేఖర్ ఎంపీడీఓ జి.స్వాతి పాల్గొన్నారు.

చెరుకువాడలో..

ఉండి: కొత్త సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవ్వాతాతలకు పింఛన్‌తో పాటు వారి ఆత్మ గౌరవాన్ని పెంచారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మంగళవారం మండలంలోని చెరుకువాడలో కొత్త పింఛన్‌ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. సర్పంచ్ కొండవేటి సాంబశివరావు(శివయ్య) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమం అంటే కేవలం వాగ్దానాలు చేసి అధికారం పొందిన అనంతరం మేనిఫెస్టోను ఆన్‌లైన్ నుండి తీసివేయడం కాదని టీడీపీని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండవేటి సాంబశివరావు, నాయకులు కొండవేటి సత్యనారాయణ (సత్తిబాబు),దాసరి సనాతన, కొర్రపాటి అనిత, సచివాలయ కన్వీనర్లు బందెల ప్రమీల, కోట పరమేష్, అంబటి వీరారెడ్డి, బొడ్డు నాగన్న పాల్గొన్నారు.

కోలమూరులో

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో పింఛన్‌ల పెంపుదల మరో మైలురాయి అని కోలమూరు సచివాలయ కన్వీనర్ నడింపల్లి రామకృష్ణంరాజు, యూత్ అధ్యక్షుడు గంధ్రాజు రాజేష్‌వర్మ అన్నారు. మంగళవారం ఉండి మండలం కోలమూరు గ్రామంలో కొత్త పింఛన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కేశవరాజు, పాము జ్యోతి పాల్గొన్నారు.

భీమవరంలో..

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలోని 11 వార్డులో మంగళవారం కొత్త, పాత పింఛన్ లబ్ధిదారులకు వార్డు ఇన్‌చార్జ్ కె.జాన్‌ఎడ్వార్డ్, సచివాలయం కన్వీనర్లు గుల్లంకి రాజు, చొప్పల లీల్లి, మెడమాల రవికుమార్ తదితరులు పింఛన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎడ్వార్డ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత కలిగిన ప్రతి ఒకరికి సంక్షేమ పథకాలు అందించి ఆదుకుంటున్నారన్నారు.

అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

సాక్షి, భీమవరం: పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని వాటిని అర్హులైన పేదలకు అందించడానికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ విశేషమైన కృషిచేస్తున్నారని భీమవరం పట్టణ 13వ వార్డు సచివాలయ కన్వీనర్ గంటా అనితా రాణి అన్నారు. మంగళవారం వార్డులోని ఫించన్‌దారులకు పెరిగిన పింఛన్ రూ.2,750 పంపిణీ చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్స్ నల్లం రాంబాబు, ఏలూరి సాయి, సచివాలయ సెక్రటరీ ఎన్ ప్రభాకర్, గంటా సుందరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుందుర్రులో..

భీమవరం అర్బన్: అవ్వ, తాతలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహారావు, సర్పంచ్ అరేటి వెంకట సత్య వీరాస్వామి నాయుడు (పెద్దబ్బు) అన్నారు. భీమవరం మండలంలోని తుందుర్రు నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు మంగళవారం రూ. 2 వేల 750 పెన్షన్ నగదును పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దా పొలురాజు, కార్యదర్శి ఎస్ఎల్‌పి మంగతయారు, చెల్లబోయిన అప్పారావు పాల్గొన్నారు.

రాయకుదురులో..

వీరవాసరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పెంచిన పెన్షన్లతోపాటు నూతనంగా అందిస్తున్న పింఛన్లను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద మంగళవారం పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, వైఎస్సార్ సీపీ కన్వీనర్లు, నాయకులు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో గూడూరి ఓంకారం, గెద్దం భారతి, బీశెట్టి లక్ష్మి, గొలగాని సత్యనారాయణ, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, గెద్దం భాస్కరరావు, పోలిశెట్టి శివన్నారాయణ, బీశెట్టి కోటేశ్వరరావు, యరకరాజు చినబాబు, కోడే వరలక్ష్మి పాల్గొన్నారు.

పెన్నాడ అగ్రహారంలో..

పాలకోడేరు: మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పాలకోడేరు మండల పరిషత్ అధ్యక్షుడు భూపతిరాజు చంటిరాజు అన్నారు. వివిధ వర్గాలకు ఇస్తున్న పింఛన్ కు అదనంగా 250/- పెంచి, 2750/- ఇస్తున్న సందర్భంగా మంగళవారం పెన్నాడ అగ్రహారం, శృంగవృక్షం, గొరగనమూడి, వేంద్ర అగ్రహారం, వేంద్ర, కొండేపూడి తదితర గ్రామాల్లో లబ్ధిదారులకు పింఛన్‌ను అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీతులసి, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, సచివాలయం కన్వీనర్లు సీహెచ్ అనూష, మురపాక శ్రీనివాస్, మంతెన పల్లాల రాజు, బోగి నాగశివ, కాకర కరుణకుమార్, ఆరేపల్లి పెదవెంకటేశ్వర్లు, ఇంటి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడులో..

ఆకివీడు: వైఎస్సార్ పింఛన్ కానుక పథకం లబ్ధిదారులకు ఒక వరం అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు చెప్పారు. స్థానిక రైస్‌మిల్లర్స్ భవనంలో పట్టణంలో కొత్తగా మంజూరైన ఫించన్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పీవీఎల్ నర్సింహరాజు మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వారందరికీ పింఛన్లను రూ. 2 వేల నుండి అంచెలంచెలుగా పెంచుకుంటూ 2,750లకు చేశారని చెప్పారు. సమావేశంలో నగర పంచాయతీ వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, చీఫ్‌విప్ పడాల శ్రీనివాసరెడ్డి కౌన్సిలర్లు నిమ్మల నాగు, దొడ్డి జగదీష్, గేదల అప్పారావు, తిమ్మరెడ్డి మాధవి, మోటుపల్లి కుమారి, గుండుగొలను సావిత్రి, ఎండీ. జక్కీ, నాయకులు మేకా పార్వతి, జీ.ధనరాజు, గుండా సుందరరామనాయుడు పాల్గొన్నారు. అలాగే కొత్త ఫించన్లను మండలంలోని పలు గ్రామాల్లో జెడ్పీటీసీ సభ్యుడు యండగండి శ్రీను, ఎంపీపీ కఠారి జయలక్ష్మీ పంపిణీ చేశారు. మంగళవారం పెదకాపవరం, చినకాపవరం, అప్పారావుపేట, సిద్ధాపురం, చినమిల్లిపాడు, గుమ్ములూరు గ్రామాల్లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో కఠారి కేశవరావు, కఠారి రాము, నాతిరెడ్డి అన్నవరం,అల్లూరి తమ్మిరాజు, నందమూరి సత్యవతి, కోట చిన్నా, చిక్కాల చిన్నా పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



భీమవరంలో హెచ్‌ఎం సుధారాణిని సత్కరిస్తున్న దృశ్యం



బొండాడపేటలో అంగన్‌వాడీ టీచర్లను సత్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

సాక్షి, భీమవరం: దేశంలో తొలిమహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని భీమవరం పట్టణంలో వివిధ విద్యాసంస్థలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పొట్టిశ్రీరాములు మునిసిపల్ గరల్స్ హైస్కూల్లో హెచ్‌ఎం జె.సుధారాణిని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. అలాగే ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ సీనియర్ ప్రొఫెసర్ వి వల్లికుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా అధ్యాపకులకు ఆదర్శనీయురాలన్నారు. కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.భువనేశ్వరి ఆధ్వర్యంలో వల్లికుమారి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్ రంగరాజు, ప్రిన్సిపాల్ ఎం.జగపతిరాజు, బీహెచ్‌వీఎస్ లక్ష్మి, అరుణ్‌కుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే డీఎన్నార్ కళాశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతిని కళాశాల మహిళాసాధికారిత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్ శాంతకుమారిని సత్కరించారు. కార్యక్రమంలో జె.రామలక్ష్మి, కె.శివరామరాజు, పి.రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో....

సమాజంలో కట్టుబాట్లు, అవరోధాలను అధిగమించి 1848లో తొలిబాలికల పాఠశాలను ప్రారంభించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలేనని మహిళాసమాఖ్య జిల్లా ప్రధానకార్యదర్శి చికిలే పుష్పకుమారి అన్నారు. పూలే జయంతి సందర్భంగా మంగళవారం భీమవరం హౌసింగ్‌బోర్డు కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు, నీలాపు భవానీ, ధనాల గంగ, నీలాపు ఎర్రమ్మ, కొండల సాయమ్మ, రౌతు పద్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

బొండాడపేటలో..

కాళ్ల: సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు మంగళవారం కాళ్ల మండలం బొండాడపేటలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదుర్గ, కమలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు కొండేటి శివకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు విద్యా అవకాశాలు కల్పించాలని పోరాడిన గొప్ప యోధురాలు సావిత్రి బాయి అన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గోళ్ల వెంకటరాంబాబు, యూత్ అధ్యక్షుడు కట్టా వెంకట్రావు పాల్గొన్నారు.

ఆకివీడులో..

ఆకివీడు: ఉత్తమ పౌరుల్ని తీర్చిదిద్దే విధంగా ఉపాధ్యాయులు సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు విజ్ఞప్తి చేశారు. సావిత్రీ బాయ్ పూలే జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో మంగళవారం మహిళా ఉపాధ్యాయురాలు, హెచ్‌ఎం బి.సూర్యకాంతాన్ని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా, సమాజ శ్రేయస్సు కోసం విప్లవాత్మకమైన బోధనలందించిన సావిత్రి పలువురు ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, వైస్‌చైర్మన్ పుప్పాల పండు, అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

ఆకివీడు : మండలంలోని దుంపగడప గ్రామంలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొత్తగా కంప్యూటర్ కోర్సు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ కె.సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సులో చేరే విద్యార్థులు ఈ నెల 6 లోపు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో కళాశాల ఆవరణలో పొందుపరచాలని సూచించారు. బీఎస్సీ చదివిన విద్యార్థులు, అలాగే పీజీ సెట్‌రాసిన విద్యార్థులు కూడా అర్హులని ఆమె తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన, విద్యా వసతి, అధునాతన కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ, డిసిటల్ సైన్స్ సెమినార్ హాల్, విశాలమైన క్రీడా స్థలం అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ వివరించారు.

ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం



ఆకివీడు 3వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో సంక్షేమ పథకాల్ని వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

ఆకివీడు: స్థానిక నగర పంచాయతీ పరిధిలోని సచివాలయం-2లో మూడవ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా పీవీఎల్ నరసింహరాజు మాట్లాడుతూ సంక్షేమ చక్రవర్తిగా జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో నిలిచిపోతారని చెప్పారు. మహిళ గర్భంలో ఉన్న పిండం దగ్గర నుండి వృద్ధాప్యంతో మంచంపై ఉన్న వృద్ధుల వరకూ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని చెప్పారు. మూడున్నర ఏళ్లలో ప్రతీ పేదవాడూ ఆర్థికంగా ఎదిగారన్నారు. మహిళలకు, రైతులకు, విద్యార్థులకు అధిక ప్రాధాన్యతనిస్తూ పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. ఈ ఏడాది ఫించన్‌లను పెంచుతూ రూ. 2750లు వృద్ధులకు అందజేస్తున్నారని, కొత్త ఫించన్లను కూడా మంజూరు చేసి వృద్ధులు, వితంతువులు హృదయాల్లో నిలిచిపోయారన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి, సంక్షేమ బ్రోచర్లను అందించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి అందే జలదుర్గ, రాజబాబు, నగర పంచాయతీచైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, చీఫ్‌విప్ పడాల శ్రీనివాసరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు మేకా పార్వతి, జగ్గరోతు విజయ్‌కుమార్, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు, జి.ధనరాజు, గుండా సుందరరామనాయుడు, అంబటి రమేష్; మోరా జ్యోతి, సిరపు శ్రీనివాస్, షేక్ హుస్సేన్, గోవేరు రమణ, పైలా సూరి, నాక్కాని పండు పాల్గొన్నారు.